క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని గీతానగర్‌కు చెందిన జ్వాలా హనుమంత్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి సోదరుడు, వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి గీతానగర్‌కు చేరుకుని హనుమంత్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, నాయకులు వడ్డె బాలాజీ, దేవరకొండ రమేష్, గుండా ఈశ్వరయ్య, మధు, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్‌పీకుంటలో ప్రచారం

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలో శనివారం ఉదయం 7 గంటలకు వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి శుక్రవారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్. మక్బూల్ అహ్మద్ హాజరవుతారని, మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

మూడు నామినేషన్ల తిరస్కరణ



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి వెంకటశివరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: ధర్మవరం శాసనసభ స్థానానికి సంబంధించిన నామినేషన్లలో మూడింటిని తిరస్కరించామని రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ల పరిశీలన చేపట్టారు. మొత్తం 18 మంది నామినేషన్లు వేశారని, అందులో మూడింటిని ఎన్నికల నిబంధనల ప్రకారం తిరస్కరించామని రిటర్నింగ్ అధికారి తెలిపారు. బీజేపీ డమ్మీ అభ్యర్థిగా వేసిన అంబటి సతీష్‌కుమార్, ఆల్ ఇండియా కిషాన్ జనతాపార్టీ గట్టు చైతన్య ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నారాయణస్వామి నామినేషన్లు తిరస్కరించామని వివరించారు.

టీడీపీ ఎన్నికల ప్రచారంలో అంగన్‌వాడీ హెల్పర్



ప్రచారంలో అంగన్‌వాడీ హెల్పర్ లక్ష్మీదేవి

కనగానపల్లి: వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని అభ్యంతరాలు చెబుతున్న టీడీపీ నాయకులు వారు మాత్రం అంగన్‌వాడీ సిబ్బందిని తమ ప్రచారంలో వాడుకుంటున్నారు. మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ హెల్పర్ లక్ష్మీదేవి రాప్తాడు టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటోందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ వేతనం తీసుకొంటూ ఒక పార్టీకి మద్దతుగా ప్రచారం చేయటం తప్పని తెలిసినా ఆమె ఒక టీడీపీ కార్యకర్తగా ప్రచారంలో పాల్గొంటోంది. అంగన్‌వాడీ హెల్పర్‌పై ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

ఆటోడ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం రూరల్: పోతుకుంట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రమణ శుక్రవారం సాయంత్రం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. రమణ ధర్మవరం చెరువు కట్ట వద్దనున్న వీర తిమ్మమ్మ గుడి సమీపంలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు అతడిని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం తీసుకెళ్లారు. ఘటనకు కారణాలు తెలియాల్సి ఉంది.

రెండు పూరిళ్లు దగ్ధం



కాలిపోతున్న పూరిళ్లు

అమడగూరు: కందుకూరిపల్లిలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. వివరాలు..గ్రామానికి చెందిన జెరిపిటి గంగులప్ప, రమణ ఇళ్లకు మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే రెండిళ్లు దగ్ధమయ్యాయి. జెరిపిటి గంగులప్ప ఇంట్లో గొర్రెలు అమ్మగా వచ్చిన డబ్బు రూ50 వేలు, 2 వాకిళ్లు, కిటికీలతో పాటుగా దుస్తులు, జెరిపిటి రమణ ఇంట్లో రూ.5 వేలు, బియ్యం 20 కేజీలు, వాకిలీ, కిటికీలు, పాత్రసామాన్లు కాలిపోయినట్లు పేర్కొన్నారు. వీఆర్‌ఓ గ్రామానికి వెళ్లి నష్టాన్ని పరిశీలించారు. ఎంపీటీసీ కోగర జయమ్మ, నాగరాజు దంపతులు తక్షణ సాయంగా బాధితులకు ఒక్కొక్కరికి రూ.3 వేలు, 20 కేజీల బియ్యాన్ని అందజేశారు.

నేతలు పోయినా.. ఓటర్లు జగనన్న వెంటే

- కోటి కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇచ్చా...
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న ఎంపీటీసీ కోటి నరేష్‌కుమార్ తదితరులు

బత్తలపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మనందరం సమిష్టిగా పోరాడి..తిరిగి జగనన్నను సీఎంగా చేసుకుందామని, ప్రలోభాలకు, డబ్బుకు నాయకులు పోవచ్చునేమోగానీ.. ఓటర్లు మాత్రం సీఎం వైఎస్ జగన్ వెంటే ఉన్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బత్తలపల్లి మండల నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బత్తలపల్లిలోని బీసీ నేతలు కోటి రాముడు, కోటి గురుమూర్తి కుటుంబాలకు తమ కుటుంబానికి గత 30 ఏళ్లుగా అనుబంధం ఉందని, కోటి సూర్యప్రకాష్‌బాబుకు మండలంలోని ఇతర నేతల కంటే అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. సర్పంచు ఎన్నికల్లో బాబు తల్లి ఓడియినా మరోమారు ఎంపీటీసీగా గెలిపించి ఎంపీపీ చేశామన్నారు. ఈ క్రమంలో ఒక ఎంపీటీసీ పారిపోతే వెతికి పట్టుకొని వచ్చి అతనికయ్యే ఖర్చులు తామే భరించామన్నారు. రాజకీయాల్లో బాబుతో ఎలాంటి ఖర్చు పెట్టనీయకుండా తానే భరించానన్నారు. బాబు ఆరోగ్యం, కూతురు చదువులకు సైతం ఖర్చు చేసినట్లు వివరించారు. ఇంత చేసినా తాను ఏనాడూ బయటకు చెప్పుకోలేదన్నారు. అయితే అతడు పార్టీ మారే క్రమంలో తనపై అసత్య ఆరోపణలు చేయడంతో బాధపడ్డానన్నారు. ఇలా బత్తలపల్లి మండల నేతలతో సమావేశమవుతానని కలలో కూడా అనుకోలేదన్నారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో హిందూపురం, పెనుకొండ, రాప్తాడులో అధిక సంఖ్యలో కురుబలు ఉన్నా కోటి బాబుకు కురుబ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇప్పించానన్నారు. జనరల్ స్థానంలో అతడి భార్య కోటి సుధను జెడ్పీటీసీగా గెలిపించామన్నారు. తమ్ముళ్లు కోటి నరేష్‌కుమార్, కోటి గోపీనాథ్‌ను ఎంపీటీసీ, ఉప సర్పంచులుగా చేశామన్నారు. భూమిని ఆక్రమించారని ఆరోపణలు చేస్తున్న వారు ఇప్పటికీ ఆ భూమి ఎండోమెంట్ పరిధిలోనే ఉందన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో మనందరం కూడా కలిసికట్టుగా పోరాడి పార్టీని గెలిపించుకుందామన్నారు. తామంతా మీ వెంటే ఉంటామని కోటి బాబు సోదరుడు కోటి సురేష్‌కుమార్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్ తమ వర్గంతో భారీ ర్యాలీగా వచ్చి ఎమ్మెల్యేకు సంఘీబావం తెలిపారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన మైనార్టీలు, ఎస్టీలను వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. కోటి బాబు వెంట బీజేపీలోకి వెళ్లిన ఆయన సోదరుడు, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్‌తో పాటు ఎంపీటీసీ సభ్యురాలు మందల మంజుల, సర్పంచు అక్కిం కాశమ్మ, మరికొందరు కార్యకర్తలకు పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి, మందల నారాయణ, బండి వీరనారప్ప, సోమశేఖర్, బండి నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

మేమంతా మీ వెంటే..!

- ఎమ్మెల్యే కేతిరెడ్డికి జై కొట్టిన కోటి సోదరులు



ధర్మవరానికి ర్యాలీగా వెళ్తున్న కోటి సోదరులు, వివిధ వర్గాల ప్రజలు

బత్తలపల్లి: కష్టమో..నష్టమో మేము మాత్రం మీ వెంటే ఉంటామని, కొందరు స్వార్థం కోసం పార్టీ కండువాలు మార్చినా వారి వెంట తాము వెళ్లమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి బత్తలపల్లి వైఎస్సార్‌సీపీ నేతలు, కోటి సోదరులు స్పష్టం చేశారు. శుక్రవారం బత్తలపల్లికి చెందిన ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్, మందల మంజుల, సర్పంచు అక్కిం కాశమ్మ, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, కోటి సోదరుడు, యువజన నాయకులు కోటి సురేష్‌కుమార్‌లతో పాటు బత్తలపల్లికి చెందిన మైనార్టీలు, ఇతర బీసీ వర్గాలు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు అందరూ స్థానిక శివాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి ర్యాలీగా ధర్మవరం రోడ్డుకు చేరుకున్నారు. అనంతరం దాదాపు 20 వాహనాలు, బైకుల్లో ర్యాలీగా ధర్మవరం తరలి వెళ్లారు. నాలుగు రోజుల క్రితం పార్టీ విడిచి వెళ్లిన ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబుతో తాము కలిసి వెళ్లేది లేదని, తామంతా మీ వెంటే నడుస్తామంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డిని కలిసి వివరించారు. ఎంపీటీసీ సభ్యుడు కోటి నరేష్‌కుమార్ బీజేపీ కండువా వేసుకున్నా, తాను మాత్రం అక్కడ ఉండలేనంటూ తిరిగి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి నాయకులు వైఎస్సార్‌సీపీ నేతలకు ప్రలోభాలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బత్తలపల్లిలోని వైఎస్సార్‌సీపీకి చెందిన వారు ఎవరూ ఇతర పార్టీలోకి వెళ్లలేదని, అందరూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంటే ఉన్నారన్నారు. పేదల తలరాతలు మారుస్తున్న సీఎం జగనన్నను ఆదరించాలని ఓటును అమ్ముకోవద్దని సూచించారు. మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని, పేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ముష్టూరు నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, సర్పంచులు చెడిపోతుల గోపాల్, చల్లా కరుణాకర్‌నాయుడు, సహకార సంఘం డైరెక్టర్ ఈడిగ కాశప్ప, బత్తలపల్లి నాయకులు బిల్లే సూరీ, కొంకా గంగాద్రి, యోగానందాచారీ, కుమ్మర వెంకటరమణ, బాబ్‌జాన్, చైతన్యరెడ్డి, వక్కల శంకరయ్య, జిక్రీయా, షేక్షావలి, షాషు, కొంకా గాంధీ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెప్పండి

- ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఎస్ మక్బూల్ అహ్మద్, తదితరులు

తలుపుల: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయడం ద్వారా టీడీపీకి బుద్ధి చెప్పాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఉడమలకుర్తి, ఓదులపల్లి, గొల్లపల్లితండా పంచాయతీల్లోని గ్రామాల్లో సర్పంచ్‌లు వెంకటపతినాయుడు, ఆదిశంకర, గౌరమ్మల ఆధ్వర్యంలో మక్బూల్, ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలోనే ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ముస్లింల రిజర్వేషన్లు ఎత్తేసే పార్టీలు కావాలా, ముస్లింల రిజర్వేషన్లు అమలు చేసిన, ఇలాగే కొనసాగించే వైఎస్సార్‌సీపీ పార్టీ కావాలా అని ఎన్నికల ఇన్‌చార్జి పూల శ్రీనివాసులు రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సింగల్‌విండో మాజీ అధ్యక్షుడు గిరిదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫీనాయక్,మాజీ జెడ్పీటీసీ సురేంద్రరెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డిక్‌బాబు, సర్పంచ్ వెంకటనారాయణ, నాయకులు కుర్లి శివారెడ్డి, శీనానాయక్, బ్రహ్మానందరెడ్డి, వివేకానందరెడ్డి, బయపురెడ్డి, రాజు, శంకర్‌రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలక్రిష్ణ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

ఉడమలకుర్తి ఎస్సీకాలనీలో టీడీపీకి చెందిన నాగార్జున, బాబయ్య ఆధ్వర్యంలో జయరాములు, అంజినప్ప, ఈశ్వరయ్య, వీరకుమార్ తదితర 20 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మక్బూల్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు.

జీఎస్టీ రద్దు చేయించే దమ్ముందా సత్యకుమార్?

- కాంగ్రెస్ అభ్యర్థి రంగన అశ్వర్థనారాయణ



మాట్లాడుతున్న రంగన అశ్వర్థనారాయణ

ధర్మవరం అర్బన్: చేనేతకు జీఎస్టీ రద్దు చేయించే దమ్ము బీజేపీ అభ్యర్థి సత్యకుమార్‌కు ఉందా అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ సవాల్ విసిరారు. కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మోదీతో చేనేత జీఎస్టీ మినహాయింపు, పదేళ్ల ప్రత్యేక హోదా ఇప్పిస్తే తాను ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. సత్యకుమార్‌తో రోడ్లొస్తాయని, అభివృద్ధి జరుగుతుందని చెబుతున్నారని, 2014 నుంచి 2019 వరకూ టీడీపీ, బీజేపీ కలిసే పాలించాయని, మరి అప్పుడు ఎందుకు అభివృద్ధి జరగలేదని ప్రశ్నించారు.

డబ్బున్న వాడేనా బీసీ..

'డబ్బున్న వాడేనా బీసీ..? తాను కాదా..? తాను చేనేత బీసీనేనని, తన వద్ద డబ్బులేదని పట్టించుకోరా అని రంగన ప్రశ్నించారు. చేనేతల ఆత్మీయ సదస్సులు పెట్టి చేనేతలంటే పల్లకీలు మోయకూడదని, పల్లకీలు ఎక్కాలని చెప్పిన చేనేత పెద్దలు ఇప్పుడు ఎవరి పల్లకీ మోస్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ధర్మవరంలో బీజేపీ వస్తే మూడు ట్యాక్స్‌లు కట్టాల్సి వస్తుందన్నారు. సత్యకుమార్‌ను కలవాలంటే శ్రీరామ్, చిలకం మధుసూదన్‌రెడ్డి పర్మిషన్ ఇవ్వాల్సి ఉంటుందని గుర్తు చేశారు. కేతిరెడ్డికి సరైన మగాడు వచ్చాడని చెబుతున్నారని, అంటే ధర్మవరంలో మగాళ్లే లేరా.. మనం ఎక్కడి నుంచో మగాడిని తెప్పించుకుంటున్నామా.. ఎందుకయ్యా ధర్మవరం ప్రజలను తక్కువ చేసి ఢిల్లీ వాళ్లను గొప్పోళ్లను చేస్తారని హితవుపలికారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నలకొత్తపల్లిలో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాణాసంచా పేల్చి ఎమ్మెల్యేని పూలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చంద్రబాబు పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనను ప్రతి ఒక్కరూ గమనించి అభివృద్ధి సంక్షేమం అందించే నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ప్రజలకు గుర్తుండిపోయే పథకం ఒక్కటీ చేపట్టలేదన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఉచిత విద్యుత్‌తో పాటు పీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలు ప్రజలకు నేటికి గుర్తున్నాయన్నారు. జగనన్న తండ్రి అడుగు జాడల్లో నడిచి నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. చంద్రబాబు, జగనన్న పాలనకు తేడాను ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు మొఖంలో ఓటమి ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. దీంతో ఏమి మాట్లాడాలో తెలియక వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని చంద్రబాబును ప్రజలు నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల వారిని ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు రాజకీయ పదవుల్లో ఎన్నో అవకాశాలు కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ తనూషా, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, రామిరెడ్డి, యోగానందరెడ్డి, నారాయణస్వామి, వేణుగోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, అశ్వర్థరెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, ఆరాధ నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందాం



తనకల్లు మండలం డీ, చెక్కవారిపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

తనకల్లు: పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్ ప్రజలకు పిలుపునిచ్చారు. దిగువచెక్కవారిపల్లి, మండ్లిపల్లిలో శుక్రవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ ఆదినారాయణ, నాయకులు శ్రీనివాసులునాయుడు, బీఎస్ తబ్రేజ్, కొండా మల్లికార్జున, తబ్రేజ్, బాబ్‌జాన్, చాంద్ బాషా, బాబాఫకృద్దీన్, సిద్దారెడ్డి, రెడ్డిపీరా, భాస్కర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి,శ్రీరాములు, వెంకటనారాయణ, ముస్తఫా, గోపాల్, రామమోహన్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మోహన్, పవన్‌కుమార్, అయూబ్, వినోద్, తిమ్మయ్య పాల్గొన్నారు.

నీటి ఎద్దడిపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

బత్తలపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధికారులకు సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్యాపురం, వెంకటగారిపల్లి, అనంతసాగరం, దంపెట్ల, సంజీవపురం తదితర గ్రామాల్లో నీటి ఎద్దడి అధికంగా ఉందన్నారు. ఆయా గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించాలని ఆదేశించారు. పలు గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు మండల గ్రాంటు నుంచి అధికంగా ఖర్చు చేసినట్లు తెలియజేశారు. అయినప్పటికీ అక్కడక్కడ సమస్యలు వస్తున్నాయని, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో అధికారులు సమస్య పరిష్కరించాలని సూచించారు. వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారి గంగిరెడ్డి వివరించారు. గొర్రెలలో అంత్రాక్స్ వ్యాధి వస్తోందని, మాంసం తినొద్దని పశువైద్యాధికారి గుర్నాథరెడ్డి సూచించారు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ ఆదెప్ప వివరించారు. ఎంపీడీఓ శివనాగప్రసాద్, వైస్ ఎంపీపీలు గజ్జెల వెంగళరెడ్డి, సాకే పార్వతి, సర్పంచులు శారదమ్మ, కాశమ్మ, రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయులు, సుజాత, రాములమ్మ, మంజుల, కోటి నరేష్‌కుమార్, ఈఓఆర్డీ దివాకర్, మండల ఇంజనీర్ రమణయ్య, ఎంఈఓలు చాముండేశ్వరి, సుధాకర్‌నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మీ, హౌసింగ్ ఏఈ మహేష్‌బాబు, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, ఏపీఎం సుదర్శన్‌రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రమ్మ ఉన్నారు.

తహసీల్దార్‌కు నివేదిక

కదిరి అర్బన్: కే. బత్తలపల్లిలోగురువారం అగ్ని ప్రమాదంలో మూడు గుడిసెలు దగ్ధమైన విషయం తెలిసిందే. అగ్ని ప్రమాదంపై వీఆర్‌ఓ ఆదినారాయణమ్మ శుక్రవారంగుడిసెల వద్దకు వెళ్లి బాధితులతో వివరాలు సేకరించారు. నివేదికను తహసీల్దార్‌కు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు.

టీడీపీని వీడిన నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

రాప్తాడు: అనంతపురం రూరల్ మండలం మన్నీలకు చెందిన టీడీపీ నాయకులు వారధి నాయుడు, దేవరాజు యాదవ్, రాప్తాడు మండలం బొమ్మేపర్తికి చెందిన దాసరి ఎర్రిస్వామి, దాసరి అశోక్ టీడీపీని వీడారు. శుక్రవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్‌చార్జి చిత్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, బొమ్మేపర్తి సర్పంచు ఆనంద్ రెడ్డి, నాయకులు ననకొట ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు కేపీఎస్ పాళ్యంలో ఎన్నికల ప్రచారం

కనగానపల్లి: మండలంలోని కేఎస్ పాళ్యం గ్రామంలో శనివారం రాప్తాడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి జరిగే ఈ ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తప్పక పాల్గొనాలని కోరారు.

రామగిరి మండలంలో..

రామగిరి: మండలంలోని పెదయ్యగారి కొట్టాల, మక్కినవారిపల్లి, చిన్నకొండాపురం, పెద్దకొండాపురం, రెడ్డివారిపల్లి, దుబ్బార్లపల్లి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రచారం చేస్తారని పార్టీ మండల కన్వీనర్ కర్రాహనుమంతరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలన్నారు.

రేపటి నుంచి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్



క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం: జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం నుంచి 30 వరకూ కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరులో జరగనున్నాయి. ఇందుకు సంబంధించి సన్నాహక పోటీలు ఆర్డీటీ క్రీడా గ్రామంలో ఈ నెల 21 నుంచి జరిగాయి. శుక్రవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సీఈఓ వెంకటేశులు, ఆర్డీటీ గ్రాస్ రూట్ లెవల్ కో–ఆర్డినేటర్ వంశీ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు ఉచితంగా దుస్తులు, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. సౌత్ జోన్ పోటీల్లో సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర, కోచ్‌లు మహేష్, సింహాద్రి, లక్ష్మీనారాయణ, వరుణ్ ,బద్రి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.

ఐదు నామినేషన్ల తిరస్కరణ

పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ ఎన్నిక ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు వేసిన నామినేషన్లను శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సబ్‌కలెక్టర్ అపూర్వభరత్ పరిశీలించారు. పరిశీలన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఉషశ్రీచరణ్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. నామినేషన్ ముగిసే సమయానికి 25 నామినేషన్లు దాఖలు కాగా పరిశీలనలో వివిధ కారణాలతో ఐదు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

తప్పిన ప్రమాదం

పెనుకొండ: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం రాత్రి పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకెళితే... కొత్తచెరువు నుంచి హిందూపురంకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు బస్టాండ్‌లోకి వచ్చింది. అయితే బస్సు తిప్పుకునే క్రమంలో అదుపు తప్పి ప్లాట్‌ఫాంపైకి దూసుకెళ్లింది. ప్రయాణికులు పక్కకు పరుగులు తీయడంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో కొంతసేపు ఆర్టీసీ బస్టాండ్‌లో అలజడి రేగింది.

'పురం'లో 8 నామినేషన్ల తిరస్కరణ

హిందూపురం: హిందూపురంలో మొత్తం 35 నామినేషన్లు దాఖలు కాగా వాటిలో 21 నామినేషన్లను అధికారులు శుక్రవారం పరిశీలన చేశారు. స్క్రూట్నీ తర్వాత 8 నామినేషన్లు తిరస్కరించినట్లు ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి,జేసీ అభిషేక్‌కుమార్ ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి టీఎన్. దీపిక, కాంగ్రెస్ ఎం.హెచ్.ఈనాయతుల్లా, టీడీపీ బాలకృష్ణ, బీఎస్పీ శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి అభ్యర్థి కోడూమూరు నౌషాద్, ఎస్‌యూసీఐ అభ్యర్థి రవీంద్ర, జైభీంరావ్ భారత్ పార్టీ అభ్యర్థి నాగరాజు, సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థి షేక్‌షౌకాత్, స్వతంత్ర అభ్యర్థులు పరిపూర్ణానందస్వామి, సాయినంది, మొహమ్మద్‌గౌస్, లోకేంద్రనాథ్, మాదన్నల నామినేషన్లను అంగీకరించారు.

ఐదు డ్రమ్ముల బెల్లం ఊట ధ్వంసం



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న సెబ్ పోలీసులు

చెన్నేకొత్తపల్లి: కనగానపల్లి మండలంలో శుక్రవారం సెబ్ పోలీసులు దాడి చేశారు. ఐదు డ్రమ్ముల నాటు సారా ఊటను ధ్వంసం చేశారు. కనగానపల్లి మండలంలో నాటు సారా తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో సెబ్ ఎస్ఐ శివప్రసాద్ సిబ్బందితో కలసి దాడి చేశారు. మద్దెలచెరువు తండా నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో నాటుసారా తయారీకి పులియ బెట్టిన బెల్లం ఊటను గుర్తించారు. అనంతరం సారాను ధ్వంసం చేశారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఓబిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.